Cell: 9440352036
మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 66 | Thursday 06.02.2025 | Price : Rs.3/- | Pages : 4
అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 66 | గురువారం 06.02. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4



### జగన్ హయాంలోనే...

## ఎక్కువ నష్టం..

తూర్పుగోదావరి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : జిల్లాలోని కొవ్వూరు టీడీపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎలక్షన్ అవగాహన సదస్సులో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సమయంలో కంటే 2019 తరవాత జగన్మోహన్ రెడ్డి పరిపాలనలోనే రాష్ట్రం ఎక్కువ నష్టపోయిందని తెలిపారు. 2014 నుండి 19 సంవత్సరం తెచ్చిన కంపెనీలను జగన్ తరిమేశారని విమర్శించారు. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో లోటు బడ్జెట్‌లో ఉన్నా సంక్షేమ అందిస్తోందన్నారు. జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలో కూటమి బలపరిచిన అభ్యర్ధి పేరాబత్తుల రాజశేఖర్‌ను అధిక మెజార్టీతో మిగతా 2 లో

### పార్టీలో ఉన్నప్పుడు...

## పార్టీ లైన్‌లో మాట్లాడాలి

### కుల గణన నివేదికకు నిప్పు పెట్టడం దారుణమన్న మంత్రి

హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : సొంత పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై తెలంగాణ మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. తీన్మార్ మల్లన్న తమ పార్టీకి చెందిన వారో కాదో ఆయనే నిర్ణయించుకోవాలని ఆమె అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన గెలుపు కోసం తాము ఎంతో కష్టపడ్డామని ఆమె మిగతా 2 లో



### పవన్ కళ్యాణ్...

## పిరికి వ్యక్తి

### : అంబటి రాంబాబు



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఏపీలో చంద్రబాబు పాలనలో జరుగుతున్న దౌర్జన్యాలు, అక్రమాలపై మాట్లాడలేని పిరికి వ్యక్తి డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్ అని వైసీపీ మాజీమంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో జరిగిన డిప్యూటి మేయర్ ఎన్నికల్లో టీడీపీ నాయకులు వైసీపీ కార్పొరేటర్లను బెదిరించి ఓటు వేయించుకుని గెలుపొందారని ఆరోపించారు. టీడీపీ ఆరాచకాలపై పవన్ ఎందుకు మౌనంగా వున్నారని, తన నోటికి ప్లాస్టర్ ఎందుకు వేసుకున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో జరుగుతున్న దుర్మార్గాలను చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ ప్రోత్సహిస్తున్నాడని పేర్కొన్నారు. రాబోయే మిగతా 2 లో

### కార్యకర్తలకు...

## అండగావుంటా : జగన్

**జగన్ 2.0ని చూస్తారు.. ఎవరినీ వదిలిపెట్టను: జగన్**

**కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న వాళ్లని వదిలిపెట్టేది లేదన్న జగన్**

**ఎవరికి ఏ కష్టం వచ్చినా తనను గుర్తుకుతెచ్చుకోవాలని సూచన**

**ప్రజలను చంద్రబాబు మోసం చేశారని విమర్శ**

**టీడీపీ నేతలకు ప్రజల వద్దకు వెళ్లే పరిస్థితి లేదని వ్యాఖ్య**

అమరావతి , **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** :ఈసారి జగన్ 2.0ని చూస్తారని... కార్యకర్తల కోసం జగన్ ఎలా పని చేస్తాడో చూపిస్తానని వైసీపీ అధినేత జగన్ అన్నారు. తొలి విడతలో ప్రజల కోసం పని చేశానని... ఆ క్రమంలో కార్యకర్తలకు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వలేకపోయానని చెప్పారు. కూటమి మిగతా 2 లో



### ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి....

## సహకరించండి

**కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ తో మంత్రి నారా లోకేశ్ భేటీ**

**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో మంత్రి నారా లోకేశ్ భేటీ**

**కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు నారా లోకేశ్ కీలక వినతి**

**ఢిల్లీలోని మంత్రి రాజ్ నాథ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన లోకేశ్**

**ఏపీలో డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని కోరిన మంత్రి**

**అప్పుల్లో మునిగిన ఏపీకి కేంద్రం అన్ని విధాల సహకరిస్తూ ఆక్సిజన్ అందిస్తోందని వ్యాఖ్య**

న్యూఢిల్లీ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఏపీలో డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని కోరారు. డిఫెన్స్ రంగం పరికరాల తయారీలో పెద్ద ఎత్తున పెట్టుబడులు, ఉద్యోగ మిగతా 2 లో



### పవన్ కల్యాణ్‌కు...

## అస్వస్థత

### వైరల్ ఫీవర్ తో బాధపడుతున్న పవన్




అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అస్వస్థతకు గురయ్యారు. ఆయన వైరల్ ఫీవర్ తో బాధపడుతున్నారని డిప్యూటీ సీఎం కార్యాలయ అధికారులు ప్రకటించారు. వైరల్ ఫీవర్ తో పాటు స్పాండిలైటిస్ కూడా ఆయనను బాధపెడుతోందని వెల్లడించారు. వైద్యుల సూచన మేరకు విశ్రాంతి తీసుకుంటున్నారని చెప్పారు. అస్వస్థత నేపథ్యంలో రేపు జరిగే కేబినెట్ భేటీకి హాజరుకాకపోవచ్చని తెలుస్తోంది. మరోవైపు పవన్ తాజా చిత్రం 'హరిహర వీరమల్లు' చివరి షెడ్యూల్ ఈరోజు ప్రారంభమయినట్లు తెలుస్తోంది. అయితే, అనారోగ్య కారణాల నేపథ్యంలో షూటింగ్ లో ఆయన పాల్గొనలేకపోవచ్చు.

### మహాశివరాత్రి ఉత్సవాలను...

## విజయవంతం చేద్దాం

**సత్రాల నిర్వహకులతో సమావేశం - సత్రాల వారు శుచి శుభ్రతలకు ప్రాధాన్యం ఇవ్వాలి**

**అన్ని సత్రాలవారు తగినంత స్థాయిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి**

శ్రీశైలం, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** అష్టదశ శక్తిపీఠంలో ఒకటైన శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల దేవస్థానంలో ఈనెల 19 నుండి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అందరం కృషిచేయాలని ఎస్.ఆర్.బి.సి. స్పెషల్ డిప్యూటి కలెక్టర రాంభూపాల్‌రెడ్డి, ఈవో ఎం. శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం వివిధ సత్రాల నిర్వహకులతో సమావేశం నిర్వహించి వారికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సమావేశంలో ఈవో ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ సత్రాల నిర్వాహకులు అందరు కూడా భక్తులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. బ్రహ్మోత్సవాలలో క్షేత్రాన్ని సందర్శించే భక్తులు ప్రతిరోజుపెరుగుతుందని అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. దేవస్థానం 20శాతం మిగతా 2 లో



### 10న కొడంగల్‌లో...

## రైతు నిరసన దీక్ష..

**కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిలో రైతు నిరసన దీక్ష**

**రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ దీక్ష**

**రాహుల్ గాంధీ ఇచ్చన బీసీ డిక్లరేషన్ బూటకమని ఎక్స్ వేదికగా కేటీఆర్ విమర్శ**



హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** :: కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిలో ఈ నెల 10వ తేదీన బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్ష జరగనుంది. ఈ రైతు నిరసన దీక్షలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పాల్గొననున్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ ఈ దీక్షను నిర్వహించనుంది.

**రాహుల్ గాంధీ ఇచ్చిన బీసీ డిక్లరేషన్ బూటకం: కేటీఆర్**

బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పచ్చి అబద్ధాలను ప్రచారం చేసిందని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ చెప్పిన బీసీ డిక్లరేషన్ వందశాతం అబద్ధమని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన ఎన్నికల హామీలు, గ్యారెంటీలు, డిక్లరేషన్లన్నీ బూటకమని ఎద్దేవా చేశారు. ఆయన తన పేరును ఎలక్షన్ గాంధీగా మార్చుకుంటే మిగతా 2 లో

# సంపాదకీయం

## వ్యవస్థలలో పెరుగుతున్న లేకితనం

లంచం ఇవ్వండయ్యా.. దాని వల్ల కాని పని అంటూ మన దేశంలో ఉండదు..” అతడు సినిమాలో సిబిఐ అధికారి ఆంజనేయ ప్రసాద్ తన సిబ్బందికి చేసే సూచన. ఆ సినిమాలో బ్యాంకులో పని కోసం సిబిఐ అధికారులు లంచాలు ఇస్తారు. అది చూసేందుకు విచిత్రంగా ఉన్నప్పటికీ.. ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే.. అది అంత విచిత్రంగా కనిపించదు. ఉదయాన్నే పేపర్ తిరిగేస్తుండగా.. నాక్ రేటింగ్ కోసం కేఎల్ యూనివర్సిటీ అడ్డదారులు తొక్కింది.. నాక్ అధికారులకు లంచాలు ఇవ్వచూపింది.. ఈ విషయం సిబిఐ అధికారులతో తెలియడంతో వారు రంగంలోకి దిగారు” ఇదీ ఆ వార్త సారాంశం. రేటింగ్ కోసం నాక్ అధికారులకు లంచాలు ఇవ్వచూపడం ఉత్తరాది రాష్ట్రాలలో యూనివర్సిటీలు చేస్తుంటాయి. దక్షిణాది రాష్ట్రాలలో తెలుగు రాష్ట్రాలు ఇందులో పోటీ పడుతున్నాయి. ఈ యూనివర్సిటీలు నిర్వహించే వారికి రాజకీయ నేపథ్యం ఉండడం.. రాజకీయాలలో వారు ప్రత్యక్ష సంబంధాన్ని కొనసాగించడంతో వారి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది.. ప్రభుత్వ భూములను ఆక్రమించడం.. చివరికి చెరువులను సైతం వదిలి పెట్టకపోవడం.. అడ్డగోలుగా భవనాలు నిర్మించి విద్యా వ్యాపారం చేయడం.. ప్రభుత్వాలు కూడా వీరికి సహకరించడంతో.. వ్యవస్థ వీరిని ఏమీ చేయలేకపోతోంది. కేఎల్ యూనివర్సిటీలో జరిగిన ఉదంతం వెలుగులోకి వచ్చింది మాత్రమే.. రాని సంఘటనలు చాలానే ఉన్నాయి. సరైన ప్రమాణాలు పాటించకుండానే యూనివర్సిటీలు నిర్వహిస్తున్న వీరు.. నాక్ అధికారులను మచ్చిక చేసుకోవడానికి ఎన్నో మోసాలు చేస్తున్నారు..గుంటూరు జిల్లా తాడేపల్లి వడ్డేశ్వరంలో కేఎల్ ఈ ఎఫ్ యూనివర్సిటీ కొనసాగుతోంది. దీనికి రేటింగ్ కోసం నాక్ అధికారులకు ముడుపులు ఇచ్చారట. నాక్ పరిశీలన బృందానికి బంగారు నాణాలు, నగదు, మొబైల్ ఫోన్లు, లాప్ టాప్ లు లంచం గా ఇచ్చారట. ఈ విషయం సిబిఐ అధికారులకు తెలియడంతో దేశవ్యాప్తంగా 20చోట్ల సోదాలు నిర్వహించింది. గుంటూరులో సిబిఐ అధికారులు మెరుపు దాడికి దిగారు. కోనేరు లక్ష్మయ్య యూనివర్సిటీలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. నాక్ రేటింగ్ ఇచ్చే విషయంలో లక్షలాది రూపాయల ముడుపులు చేతులు మారాయి అన్న ఆరోపణలపై ఈ తనిఖీలు కొనసాగాయి. దేశవ్యాప్తంగా విద్యాసంస్థల్లో ఏకకాలంలో ఈ తనిఖీలు కొనసాగినట్లు తెలుస్తోంది. సాధారణంగా విద్యాసంస్థలకు నాక్ గుర్తింపు ఇస్తారు. కొన్ని ప్రైవేటు కాలేజీలకు నాక్ మెరుగైన రేటింగ్స్ ఇచ్చేందుకు భారీగా ముడుపులు తీసుకున్నారన్న ఆరోపణల నేపథ్యంలోనే కేఎల్ యూనివర్సిటీలో సిబిఐ అధికారుల బృందం విస్తృత తనిఖీలు చేపట్టింది. అయితే ఈ ఆరోపణలు నిజమని తేలడంతో వైస్ ఛాన్సలర్ జీవి సారధి వర్మను అరెస్టు చేశారు. అయితే ముడుపులు తీసుకున్న వారిలో నాక్ టీం సభ్యులు ఉండడం ఆందోళన కలిగిస్తోంది.ఒక్క గుంటూరు కాదు.. దేశవ్యాప్తంగా విద్యాసంస్థల్లో ఏకకాలంలో సీబీఐ బృందాలు తనిఖీలు చేపట్టాయి. ఇందుకోసం 15 బృందాలు రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. గుంటూరు వడ్డేశ్వరంలో ఉంది కేఎల్ యూనివర్సిటీ. ఏ++నాక్ అక్రిడేటింగ్ రేటింగ్ కోసం కేఎల్ యూనివర్సిటీ భారీగా నగదు ముట్ట చెప్పినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఫిర్యాదులు అందడం.. విచారణలో సాక్షాలు దొరకడంతో రెడ్ హ్యాండెడ్ గా వైస్ ఛాన్స్ లర్ ను అరెస్ట్ చేశారు.నాక్ రేటింగ్ గుట్టు రట్టు చేశారు. అయితే వీసీ తో పాటు మరో పదిమందిని సైతం అరెస్టు చేయడం విశేషం. యూనివర్సిటీకి అనుకూలంగా రేటింగ్ ఇవ్వాలని భారీగా ముడుపులు చెల్లించినట్లు సాక్షాలతో సహా తేలింది. ఏకంగా నాక్ టీంకు లంచం ఇచ్చినట్లు సిబిఐ అధికారులు వెల్లడించారు.గుంటూరు, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, సంబల్పూర్, భోపాల్, బిలాస్పూర్ వంటి 20చోట్ల ఏకకాలంలో 15 సీబీఐ బృందాలు దాడులు చేసినట్లు తెలుస్తోంది. అక్రిడేటింగ్ వెయిటింగ్ కోసం ఇచ్చిన నగదు, బంగారం, లాప్టాప్ లు, సెల్ఫోన్లను సిబిఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 37 లక్షల రూపాయల నగదు, విలువైన సెల్ఫోన్లు వంటివి పట్టుబడ్డాయి.నాక్ అక్రిడేటింగ్ రేటింగ్ నకు సంబంధించి దేశవ్యాప్తంగా భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. దీనిపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో సిబిఐ స్పందించింది. దేశవ్యాప్తంగా విద్యాసంస్థల కదలికలపై నిఘా పెట్టింది. అటు అక్రిడేటింగ్ ఇచ్చే నాక్ టీం పై సైతం ప్రత్యేక ఫోకస్ పెట్టింది. ఈ తరుణంలోనే దేశవ్యాప్తంగా జరిపిన తనిఖీల్లో.. భారీగా ముడుపులు అందించేందుకు విద్యాసంస్థలు సిద్ధపడినట్లు తేలింది. మొత్తానికైతే గుంటూరులో సిబిఐ దాడులు సంచలనం కలిగించాయి.ఈ సోదాలలో 37 లక్షల నగదు, 6 లాప్ టాప్ లు, ఒక ఐఫోన్ స్వాధీనం చేసుకున్నారట. కే ఎల్ ఈ ఎఫ్ యూనివర్సిటీ చెందిన జెపి సారధి వర్మ, కోనేరు రాజా, రామకృష్ణ, నాక్ పరిశీలన కమిటీ చైర్మన్ సమరేంద్రనాథ్, పలువురిని సిబిఐ అధికారులు అరెస్ట్ చేశారు.. ఇలాంటి తప్పుడు రేటింగ్స్ తెచ్చుకొని.. లేనిపోని ప్రచారం చేసి.. విద్యార్థుల దగ్గర కేఎల్ యూనివర్సిటీ లక్షలలో ఫీజులు వసూలు చేస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోట్ల రూపాయల విద్యా వ్యాపారం కావడంతో..నాక్ అధికారులకు లంచాలు ఇవ్వచూపిందని.. సిబిఐ తన అభియోగ పత్రంలో పేర్కొంది. గతంలో ఈ యూనివర్సిటీ పై చాలావరకు ఫిర్యాదులు వచ్చాయి. అయినప్పటికీ యాజమాన్యం వాటిని అత్యంత సమర్థవంతంగా తొక్కి పెట్టింది. మరి ఇప్పుడు సిబిఐ కేసు నమోదు చేసిన నేపథ్యంలో ఏం జరుగుతుందనేది చర్చనీయాంశంగా మారింది.

# మహాశివరాత్రి ఉత్సవాలను...



నుంచి 30శాతం దాకా ఏర్పాట్లను పెంపుదల చేసిందన్నారు. అన్ని సత్రాలవారు గత సంవత్సరం కంటే అదనంగా ఏర్పాట్లు చేసుకోవాలని, సరుకులు, ఇతర సామాగ్రి మొదలైనవాటిని బ్రహ్మోత్సవాల ప్రారంభంకంటే ముందుగానే కొనుగోలు చేసి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అన్ని సత్రాలవారు సేవాదృక్పథంతో భక్తులకు సేవలు అందించాలన్నారు. బ్రహ్మోత్సవాలలో భక్తుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది కాబట్టి అన్ని సత్రాలవారు కూడా తగినంత మేరకు చెత్తకుండీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. చెత్తాచెదారాలను చెత్తకుండీలలోమాత్రమే వేయాలన్నారు. ఎప్పటికప్పుడు చెత్తచెదారాలను తొలగించే ఏర్పాట్లు వుండాలన్నారు. భద్రతా చర్యలలో భాగంగా అన్ని సత్రాల వారుకూడా తగినంత స్థాయిలో సి.సి.కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అన్ని సి.సి. కెమెరాలు కూడా సజావుగా పనిచేసే విధంగా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. సత్రాలవారు నిర్వహించే అన్నదానంలో శుచీశుభ్రతలు ఉండేవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, తాజా కూరగాయలనే వాడాలని సూచించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని అన్ని సత్రాలవారుకూడా ముందస్తుగానే నీటి ట్యాంకులతో నీటినిల్వ చేసుకోవాలన్నారు. దేవస్థానం నిరంతరం నీటిసరఫరా చేస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా శ్రీశైలక్షేత్రాన్ని ప్లాస్టిక్ రహిత క్షేత్రంగా ప్రకటించడం జరిగిందన్నారు. ప్లాస్టిక్ నిషేదం అమలుకు సత్రాలవారు కూడా సహకరించాలన్నారు. ఈ విషయమై సత్రాల వసతి పొందే భక్తులకు సత్రయాజమాన్యాలు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. అనంతరం రెవెన్యూ డివిజనల్ అధికారి నాగజ్యోతి మాట్లాడుతూ భక్తుల సౌకర్యాల కల్పనకు అన్ని సత్రాలవారు కూడా పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ విషయమై సత్ర యాజమాన్యాల వారు ఆయా సత్రాలలో విధులు నిర్వహిస్తున్న కౌంటరు సిబ్బందికి, అన్నదానం సిబ్బందికి తగు సూచనలు చేయాలన్నారు. భక్తులకు తాగునీటి సమస్యలేకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ప్రజా సంబంధాల అధికారి, వసతి విభాగం అధికారులు, స్థానిక తహశీల్దార్ శ్రీనివాసరావు, స్థానిక మండల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి....





అవకాశాలు వస్తున్న నేపథ్యంలో కొన్ని యూనిట్లు ఏపీకి వచ్చేలా సహకరించాలన్నారు. గత ప్రభుత్వం అస్తవ్యస్తంగా తయారుచేసిన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పట్టాలు ఎక్కిస్తున్నామని తెలిపారు. కేంద్రం అందించిన సహకారంతో రాష్ట్ర రాజధాని అమరావతి పనుల పురోగతి, పోలవరం పనులు సాగుతున్న తీరును రాజ్ నాథ్ కు తెలియజేశారు. ఇక గత పాలకుల అనాలోచిత విధానాలతో రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో మునిగిన రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం ఆక్సిజన్ అందిస్తోందంటూ ఏపీ అభివృద్ధికి సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఏపీని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని మంత్రి లోకేశ్ చెప్పారు. కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తమవంతు సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, ఎంపీలు పాల్గొన్నారు.

**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో మంత్రి నారా లోకేశ్ భేటీ :**

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలోని ఆయన నివాసంలో ఈరోజు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ఈ ఏడాది ఆగస్టులో నిర్వహించబోయే అఖిల భారత విద్యా మంత్రుల సమ్మేళనంను ఏపీలో ఏర్పాటు చేసే అవకాశం కల్పించాల్సిందిగా కోరినట్లు తెలిపారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ఏపీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశామన్నారు. విద్యారంగంలో కీలక సంస్కరణలపై చర్చించడానికి ఈ కాంక్లేవ్ ఒక వేదికగా ఉపయోగపడుతుందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వ ఆర్థిక దుర్వినియోగం, కేటాయించిన వనరులను తక్కువగా ఉపయోగించడం వల్ల ఏపీలో విద్యావ్యవస్థ కుంటుపడిందన్నారు. దీనివల్ల మౌలిక సదుపాయాల అభివృద్ధితో సహా కీలక రంగాల్లో పెద్దఎత్తున బకాయిలు ఉన్నాయని తెలిపారు. కేజీబీవీలు, నైపుణ్య విద్య, ఐసీటీ ఆధారిత అభ్యాసం, నాణ్యత పెంపుదలకు కేంద్రం నుంచి ఏపీకి నిధుల కేటాయింపులు పెంచాలని కోరారు. ఏపీలో ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి ప్రతి పంచాయతీలో మోడల్ ప్రైమరీ స్కూళ్లను ఏర్పాటు చేసి భరోసా కల్పించాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఇందుకు అధిక బడ్జెట్ కేటాయింపు అవసరం అవుతాయని, 2025-26 బడ్జెట్ లో ఏపీకి అత్యధికంగా నిధులు కేటాయించాలని కోరామన్నారు.రాష్ట్రంలో పీఎం శ్రీ పథకం కింద ఏర్పాటైన పాఠశాలలు అద్భుతమైన పురోగతిని కలిగి ఉన్నాయని తెలిపారు. ఈ కారణంగా తల్లిదండ్రులు, కమ్యూనిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, వివిధ ప్రాంతాల నుంచి డిమాండ్ పెరుగుతోందన్నారు. పీఎం శ్రీ ఫేజ్ -1, 2 లలో కలిపి ఏపీలో ప్రతిపాదించిన 2,369 పాఠశాలలకు గాను 855కు మాత్రమే మంజూరయ్యాయని తెలిపారు. గతంలో సిఫార్సు చేసిన మిగిలిన 1,514 పాఠశాలలను ఫేజ్ %-% 3 పీఎం శ్రీలో మంజూరు చేయండి. ఏపీలో ఉన్నత విద్య అభివృద్ధికి పూర్వోదయ పథకం కింద పెద్ద ఎత్తున సాయం అందించండి. యూనివర్సిటీల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.3,229 కోట్లు, రాష్ట్రంలో 37 ప్రభుత్వ కళాశాల భవనాల నిర్మాణానికి రూ. 555 కోట్లు, ఇప్పటికే పనిచేస్తున్న డిగ్రీ కళాశాలల్లో క్లాస్ రూమ్స్, ల్యాబరేటరీలు, లైబ్రరీ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి రూ.330 కోట్లు మంజూరు చేయండి. కర్నూలు అబ్దుల్ కలాం ఉర్దూ యూనివర్సిటీ, ఒంగోలు ఆంధ్రకేసరి యూనివర్సిటీల్లో భవన నిర్మాణాలకు చెరో రూ.50 కోట్లు, రాష్ట్రంలో 10 మహిళా కళాశాలల ఏర్పాటుకు రూ.150 కోట్లు, రెండు మోడల్ డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు రూ.30 కోట్లు, రూ. 250 కోట్లతో ఏఐ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎమర్జింగ్ టెక్నాలజీస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు నిధులు కేటాయించాలని మంత్రికి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. 4 మేజర్ యూనివర్సిటీల్లో ఇంక్యుబేషన్ హబ్ లను ఏర్పాటు చేసేందుకు రూ.20 కోట్ల చొప్పున రూ. 80 కోట్లు, హయ్యర్ ఎడ్యుకేషన్ ఫ్యాకల్టీ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ కు రూ. 50కోట్లు, ఎంపిక చేసిన యూనివర్సిటీల్లో ఇంటర్నేషనల్ స్టూడెంట్ హాస్టల్స్ నిర్మాణానికి రూ. 80కోట్లు, యూనివర్సిటీ హాస్టళ్లలో సౌకర్యాల మెరుగుదలకు రూ.180కోట్లు మంజూరు చేయాలని కోరారు. రీసెర్చి, ఇన్నొవేషన్, అకడమిక్ ఎక్సలెన్స్ హబ్ గా ఏపీని తీర్చిదిద్దేందుకు పూర్వోదయ పథకం కింద మొత్తంగా రూ.5,684 కోట్లు మంజూరు చేయాల్సిందిగా మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

**కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు నారా లోకేశ్ కీలక వినతి :**

ఢిల్లీ పర్యటనలో ఉన్న రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ నిన్న రాత్రి కేంద్ర రైల్వే, ఐటీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమయ్యారు. దాదాపు రెండు గంటల పాటు ఆయన భేటీ కొనసాగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి లోకేశ్ పలు కీలక వినతులు చేశారు. కేంద్ర బడ్జెట్ లో ప్రకటించిన ఏఐ సెంటర్ అఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎడ్యుకేషన్ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పాలని లోకేశ్ కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) తో రాబోతున్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని, దీనికి కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే విశాఖపట్నంలో తాము ఏర్పాటు చేయబోతున్న డేటా సిటీకి సహకరించాలని కోరారు. కేంద్ర మంత్రితో భేటీ అనంతరం నారా లోకేశ్ మీడియాతో మాట్లాడారు. ప్రత్యేక ఆర్థిక మండళ్లు, డేటా సిటీల ఏర్పాటు తదితర అంశాలపై కేంద్ర మంత్రితో మాట్లాడగా, ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు. అన్ని రకాలుగా సహకారం అందిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ఇచ్చిన పలు సూచనలను సీఎం దృష్టికి తీసుకువెళతామని లోకేశ్ తెలిపారు. త్వరలో కేంద్ర మంత్రి వైష్ణవ్ విశాఖ, తిరుపతిలలో పర్యటించి గతంలో టీడీపీ హయాంలో చేసిన పనులు స్వయంగా చూస్తానని హామీ ఇచ్చారని చెప్పారు. విశాఖలో టీసీఎస్ కార్యకలాపాలు రెండు నెలల్లో ప్రారంభమవుతాయని, కాగ్నిజెంట్ ఏర్పాటుపై త్వరలో ప్రకటన వస్తుందని తెలిపారు. ఏడాదిలో రాష్ట్రంలో ఒక్కో ప్రాజెక్టును ఏర్పాటు చేసుకుంటూ వెళ్తామని లోకేశ్ వివరించారు.

# “నేను మీ తండ్రి (తేరేబాప్) సమకాలికుడిని. నువ్వేం మాట్లాడతావు?

న్యూఢిల్లీ. : కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే రాజ్యసభలో తన ప్రసంగానికి బీజేపీ ఎంపీ, మాజీ ప్రధానమంత్రి చంద్రశేఖర్ కుమారుడు నీరజ్ శేఖర్ అడ్డుపడటంతో ఒక్కసారిగా సహనం కోల్పోయారు. “నేను మీ తండ్రి సమకాలికుడిని. ఇంకా నువ్వు చిన్నపిల్లాడివే. కూర్చో” అని ఖర్గే గద్దించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై జరిగిన చర్చలో ఖర్గే మాట్లాడుతూ, అమెరికా డాలర్‌తో రూపాయి విలువ పడిపోయిందని అన్నారు. వెంటనే నీరజ్ శేఖర్ ఆయన ప్రసంగానికి అడ్డుపడటంతో ఖర్గే ఒక్కసారిగా సహనం కోల్పోయారు. “నేను మీ తండ్రి (తేరేబాప్) సమకాలికుడిని. నువ్వేం మాట్లాడతావు? షట్ అప్ అండ్ సిట్” అని మండిపడ్డారు. దీంతో సభలో గందరగోళం తలెత్తింది. చైర్మన్ జగ్దీప్ ధన్‌ఖడ్ వెంటనే ఇరువర్గాలను శాంతపరచేందుకు ప్రయత్నించారు. చంద్రశేఖర్ ఈ దేశంలోనే పెద్ద నాయకులలో ఒకరని, ఆయన గౌరవానికి కొలమానాలు లేవని అన్నారు. మాజీ ప్రధానిపై ఖర్గే చేసిన సంబోధనను ఉపసంహరించుకోవాలని కోరారు. దివంగత చంద్రశేఖర్, తాను కలిసి ఒకేసారి అరెస్టు అయ్యామని, ఆ కారణంగానే మీ తండ్రి నా సమకాలికుడని చెప్పానని ఖర్గే వివరణ ఇచ్చారు. దీనిపై ధన్‌ఖడ్ స్పందిస్తూ, మీరు ‘ఆప్‌కే బాప్’ అనడాన్ని సమర్థించుకుంటున్నారా? మరొక గౌరవ సభ్యుడితో మాట్లాడుతూ మీరు ‘ఆప్ కే బాప్’ అనడం సరికాదు. దయచేసి మీ వ్యాఖ్యలు ఉపసంహరించుకోండి అని మరోసారి ఖర్గేను కోరారు. దీనిపై ఖర్గే తిరిగి మాట్లాడుతూ, ఎవరినీ అవమానించడం తన అలవాటు కాదని, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను ఎన్నోసార్లు బీజేపీ అవమానించిందని గుర్తు చేశారు. స్నానం చేసేటప్పుడు రైన్‌కోట్ వేసుకుంటారని, ఆయన మాట్లాడరని, ప్రభుత్వాన్ని నడపలేరని ఎన్నోసార్లు సభ్యులు వ్యాఖ్యలు చేశారని, కానీ మన్మోహన్ మాత్రం దేశ ప్రయోజనాల దృష్ట్యా మౌనంగా ఉండిపోయారని అన్నారు. మౌని బాబా అని పిలిచినా ఆయన మాట్లాడలేదని, వ్యక్తులను అవమానపరచడం బీజేపీ అలవాటు అయితే, అవమానాలను భరించే అలవాటు తమదని అన్నారు. సమాజ్‌వాదీ పార్టీ మాజీ ఎంపీ అయన నీరజ్ చంద్రశేఖర్ 2019లో బీజేపీలో చేరారు. సోషలిస్ట్ అగ్రనాయకుల్లో ఒకరైన ఆయన తండ్రి చంద్రశేఖర్ 1990 అక్టోబర్ నుంచి 1991 జూన్ వరకూ ఆరు నెలలు దేశ ప్రధానిగా సేవలందించారు.

# పవన్ కళ్యాణ్...

రోజుల్లో టీడీపీ తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. స్టాండింగ్ కమిటీ ఎన్నికల నోటిఫికేషన్ నాటికి వైసీపీకి 33 మంది కార్పొరేటర్ల బలం ఉండగా ప్రలోబాలకు గురిచేసి వైసీపీ కార్పొరేటర్లను చేర్చుకున్నారని ఆరోపించారు. ఎన్నిక రోజున మరో ఐదుగురు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడడం బాధేసిందనిఇ పేర్కొన్నారు. రాష్ట్రంలో మున్సిపల్ కార్పొరేషన్ పదవికాలం నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా అధికారంలో వున్న సభ్యులు అవిశ్వాసం పెట్టడానికి సిద్ధమవుతున్నారని తెలిపారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్థాయి సంఘం ఎన్నికల్లో తనస్థాయిని తగ్గించుకున్నారని ఆరోపించారు. మేయర్ కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగిందని ఆరోపించారు. తాను పార్టీ మారే ఆలోచన లేదని వెల్లడించారు.

# జగన్ హయాంలోనే...

గెలిపించాలన్నారు. బూత్ కన్వీనర్లు కేటాయించిన పట్టభద్రులను వ్యక్తిగతంగా కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి రాజశేఖర్ గెలిపించాలని తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలిచేలా ప్రతి ఒక్కరు పని చేయాలని పార్టీ నేతలు, కార్యకర్తలకు మంత్రి నిమ్మల రామానాయుడు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మరోవైపు ఈ ఎన్నికలను కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ స్థానాన్ని గెలిపించే బాధ్యతను గోదావరి జిల్లాల నేతలకు, శ్రేణులకు అప్పగించింది. కూటమి అభ్యర్థి పేరబత్తుల రాజశేఖర్‌ను గెలిపించేందుకు మంత్రులు కృషి చేస్తున్నారు. సమావేశాలు నిర్వహించి కూటమి అభ్యర్థిని గెలిపించాల్సిందిగా కూటమి నేతలు, కార్యకర్తలకు చెబుతున్నారు. కూటమి నేతలు, కేడర్ ఐక్యంగా అభ్యర్థిని గెలిపించే పనిలో నిమగ్నమయ్యారు. ఉభయ గోదావరి జిల్లాల్లో సుమారు 3 లక్షలకు పైగా పట్టభద్రుల ఓట్లు ఉన్నాయి. కాగా.. ఉభయగోదావరి జిల్లా పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఇప్పటికే మొదలైంది. ఈనెల 3 నుంచి 10వ తేదీ వరకు నామినేషన్లను సమర్పించాల్సి ఉంటుంది. ఈనెల 8, 9 తేదీలు సెలవు రోజులు. ఆ రెండు రోజులు మినహా మిగిలిన రోజుల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. ఏలూరు కలెక్టరేట్‌లో నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. ఈ నెల 11న నామినేషన్లను పరిశీలిస్తారు. ఆపై 13న మధ్యాహ్నం 3గంటల వరకు ఉపసంహరణకు గడువు ఉంది. 27 ఉదయం పోలింగ్ జరుగనుంది. ఆ రోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. మార్చి 3న ఏలూరులో ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగనుంది. ఎమ్మె ల్సీ ఎన్నికలకు 440 పోలింగ్ కేంద్రాలను ఏర్పా టు చేశారు అధికారులు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 3,15,261 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోనున్నారు.

# పార్టీలో ఉన్నప్పుడు...

పేర్కొన్నారు. పార్టీలో ఉన్నప్పుడు పార్టీ లైన్‌లోనే మాట్లాడాలని సూచించారు. ఆయన ఏదైనా అంశాన్ని లేవనెత్తాలనుకుంటే పార్టీ నిర్వహించే సమావేశాలకు వచ్చి ప్రశ్నించవచ్చునని ఆమె అన్నారు. ఆయనకు ఎలాంటి అనుమానం ఉన్నా వచ్చి నిలదీయవచ్చునన్నారు. కుల గణన నివేదికకు నిప్పు పెట్టడం దారుణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కుల గణన నివేదిక తప్పుల తడక అని, దానిని తీన్మార్ మల్లన్న కాల్చివేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. బీసీలకు న్యాయం చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క స్పందించారు. కుల గణనలో తప్పులు జరిగాయని విమర్శలు చేసిన బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై కూడా మంత్రి స్పందించారు. తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు కుల గణనలో పాల్గొనలేదన్నారు. సర్వేలో భాగస్వాములు కాని వారికి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. దేశంలోనే తొలిసారి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో కుల గణన చేసిందని, ఇది దేశానికి దిక్సూచి అని ఆమె అన్నారు.

# 10న కొడంగల్‌లో...

మంచిదని అన్నారు. నిన్నటి అసెంబ్లీ సమావేశం ద్వారా తెలంగాణ ప్రజలకు రెండు విషయాలు అర్థమయ్యాయని కేటీఆర్ అన్నారు. ఏడాదికి పైగా పాలన చేస్తున్న ప్రభుత్వానికి ఏ అంశం పైనా స్పష్టత లేదని, బీసీ డిక్లరేషన్ పేరుతో అబద్ధాలు చెప్పిందని తేలిపోయిందని ఆయన అన్నారు. అసెంబ్లీలో సమర్పించిన డేటాపై ప్రభుత్వానికి ఏమాత్రం స్పష్టత లేదని విమర్శించారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలనే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేదని నిన్నటితో తేలిపోయిందని ఆయన అన్నారు. రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ నిస్సిగ్గుగా యూ టర్న్ తీసుకుందని విమర్శించారు. కేంద్రంపై నెపం నెట్టి తప్పించుకోవాలని చూస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలు, చెప్పిన మాటలన్నీ బూటకమేనని తేలిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు.

# కార్యకర్తలకు...

ప్రభుత్వంలో వైసీపీ కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. జగన్ 1.0లో కార్యకర్తలకు అంతగా చేసుండకపోవచ్చని... జగన్ 2.0లో వేరుగా ఉంటుందని చెప్పారు. విజయవాడ వైసీపీ కార్పొరేటర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.జగన్ 1.0లో ప్రతి పథకం, ప్రతి విషయంలో మొట్టమొదట ప్రజలే గుర్తుకొచ్చి, వారి కోసం తాపత్రయపడ్డానని జగన్ తెలిపారు. ఇప్పుడు చంద్రబాబు మన కార్యకర్తలను పెడుతున్న ఇబ్బందులను చూశానని... మీ అందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా తనను గుర్తుకు తెచ్చుకోవాలని... తనను 16 నెలలు జైల్లో పెట్టారని... తనపై కేసులు పెట్టింది కూడా కాంగ్రెస్, టీడీపీ నాయకులేనని చెప్పారు. జైలు నుంచి బయటకు వచ్చి ప్రజల అండతో ముఖ్యమంత్రిని అయ్యానని తెలిపారు. ఈ విషయాన్ని అందరూ గుర్తుపెట్టుకోవాలని చెప్పారు. 30 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉంటానని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపాలిటీల్లో టీడీపీకి బలం లేకపోయినా బెదిరింపులకు, ప్రలోభాలకు గురి చేసి టీడీపీ వైపుకు తిప్పుకుంటున్నారని జగన్ మండిపడ్డారు. కొందరు ధైర్యంగా నిలబడ్డారని, వారిని చూసి గర్విస్తున్నానని చెప్పారు. ఇచ్చిన ప్రతి హామీని మన ప్రభుత్వ హయాంలో నెరవేర్చామని... అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేశామని తెలిపారు. ఎన్నికల్లో ఓడిపోయినా తలెత్తుకుని ప్రజల దగ్గరకు వెళ్లగలమని... కానీ, టీడీపీ నేతలకు ఆ పరిస్థితి లేదని చెప్పారు. చంద్రబాబును నమ్మడమంటే చంద్రముఖిని లేపడమేనని... పులి నోట్లో నోరు పెట్టడమేనని ఆనాడే చెప్పానని తెలిపారు. చంద్రబాబు సూపర్ సిక్స్ లు, సూపర్ సెవెన్ లని చెప్పి ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ప్రజలు కాలర్ పట్టుకుని నిలదీస్తారనే భయంతో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. మన ప్రభుత్వంలో ప్రతిదీ పక్కాగా జరిగిందని... చంద్రబాబు ఎందుకు చేయలేకపోతున్నారనే చర్చ ప్రతి ఇంట్లో జరుగుతోందని జగన్ అన్నారు. ఇసుకను రెట్టింపు ధరలకు అమ్ముకుంటున్నారని... ప్రతి నియోజకవర్గంలో పేకాట క్లబ్ లు కనిపిస్తున్నాయని విమర్శించారు. ఇండస్ట్రీ నడపాలన్నా, మైనింగ్ చేసుకోవాలన్నా డబ్బులు ఇవ్వాల్సిందేనని... ఎమ్మెల్యే దగ్గర నుంచి చంద్రబాబు వరకు పంపకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. 9 నెలల్లోనే కూటమి నేతలు దారుణంగా తయారయ్యారని అన్నారు.

## ఇండ్ల స్థలాల పట్టాలు కావాలని ......
# వీకోట మండల వికలాంగుల అభ్యర్ధన.



వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 05: వీకోట మండలంలోని వికలాంగులు ఈరోజు వీకోట మండల అభివృద్ధి కార్యాలయం వద్ద సమావేశమై తమకు ఇంటి స్థలాలు పట్టాలు మంజూరు చేసి తమకు వికలాంగుల సంక్షేమం క్రింద గృహాలు నిర్మించి ఇవ్వాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ జి శ్రీనివాసులు ను అభ్యర్ధించినారు.వికలాంగుల అభ్యర్ధన మేరకు స్పందించిన జిల్లా పరిషత్ చైర్మన్ చిత్తూరు జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లి ,మీ సమస్యలను పరిష్కరించడానికి గట్టిగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చినారు.

## వేణుగోపాలస్వామి బలిపీఠముల......
# పునః నిర్మాణం.



వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 05: వీ.కోట పట్టణంలో వెలసియుండు రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయానికి సంబంధించిన నాలుగు మాడవీధులలో ఆలయ బలిపీఠాలను పునః నిర్మాణం చేపట్టేందుకు ప్రజలు భక్తాదుల సహకారముతో బలిపీఠాలను తప్పించి ఆలయ ప్రాంగణంలో నీటి శుద్ధి చేసి పూజారి కార్యక్రమాలు నిర్వహించి అనంతరం మాడవీధులలో ఊరేగింపు నిర్వహించి అనంతరం నిర్మాణం చేపట్టేందుకు అర్చకులు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి వీకోట మండలంలోని పుర ప్రజలు భక్తాదులు విచ్చేసి పూజా... కార్యక్రమాలలో పాల్గొని దేవుని కృపకు పాత్రులు కావాలని ఆలయ ట్రస్ట్, బోర్డ్ మెంబర్లు కోరినారు.

## పలమనేర్ హెల్పిం కాకగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ....
# అనాధశవం కు అంత్యక్రియలు.



పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి05: పలమనేరులో అనాధ శవం కు ఎన్ హెచ్ ఆర్ సి సి ఎఫ్ & పలమనేర్ హెల్పింగ్ హాండ్స్ వారి సహకారంతో అలాగే పలమనేరు సబ్ ఇన్స్పెక్టర్ వారి ఆదేశాల మేరకు ఈరోజు ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి సి ఎఫ్ చైర్మన్ మాదేశ్ మరియు టీం సభ్యులు, పలమనేరు హెల్పింగ్ హాండ్స్ శివ, పలమనేరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీకి సంబంధించి...
# జమ ఖర్చులు తెలపాలి
## సర్పంచ్ హబీబ్ భాష



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 05: అన్నమయ్య జిల్లా పీలేరు పంచాయతీకి సంబంధించిన జమా ఖర్చులను ఈవో గురు మోహన్ తెలపాలని సర్పంచ్ హబీబ్ భాషా కోరారు అలాగే కార్మికులకు జీతభత్యాలు సకాలంలో చెల్లించాలని కోరారు భవన నిర్మాణ అనుమతులు లైసెన్సులు. రోజువారి పంచాయితీ కలెక్షన్లు అదేవిధంగా పంచాయతీలో చేసిన తీర్మానాలను అమలుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీనాథ్ రెడ్డి వెంకటరమణారెడ్డి కాలేశా. రమణ.సాంబశివారెడ్డి.మల్లికార్జున్ రెడ్డి నాగభూషణం అబిడ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సవితమ్మకు.....
# ఘన స్వాగతం.

హిందూపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 05:రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌలి శాఖ మంత్రి సవితమ్మకు హిందూపురం తెలుగు దేశం పార్టీ నాయకులు బుదవారం ఘన స్వాగతం పలికారు. శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం పట్టణం గుడ్డం దేవస్థానం వద్ద ఉన్న చేనేత శిక్షణ కేంద్రం నందు బుదవారం కార్మికులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథులుగా సవితమ్మ విచ్చేయనున్నారు. ఉమ్మడి కూటమి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు,కూటమి నాయకులు తది తరులు పాల్గోన్నారు.



# హృదయ రక్షా ఇంజక్షన్ ను సద్వినియోగం చేసుకోండి
## మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మురళీ




వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 05: బుధవారం రోజు వీ.కోట సామాజిక ఆరోగ్య కేంద్రం నందు గుండెపోటు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఇందులో బాగంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మురళీ మాట్లాడుతూ, మారిన జీవన శైలి, ఆహారపు అలవాట్ల కారణంగా వయస్సు తో సంబంధం లేకుండా హార్ట్ ఎటాక్ సంభవిస్తుంది, అకస్మాత్తుగా గుండెపోటు వచ్చినప్పుడు తొలి గంటలోపు అత్యవసర ఇంజక్షన్ ఇస్తే రోగి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుంది, అయితే ఇది కాస్త ఖర్చుతో కూడుకున్నది, ఇంజక్షన్ అందుబాటులో లేకపోవడం,ఆర్థిక సమస్యల కారణంగా సరైన సమయం లో వైద్యం అందక గుండెపోటు తో మరణించే వారి సంఖ్య అధికమవుతోంది, ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం దీని పై దృష్టి సారించి, గుండె నొప్పి రోగులకు మేలు చేకూరేలా చర్యలు చేపట్టింది, అందులో బాగంగా వీ కోట సామాజిక ఆరోగ్య కేంద్రం నందు గుండెపోటుకు గురి అయిన వారికి “42,000 రూపాయలు కరీదు గల ఇంజక్షన్ పూర్తిగా ఉచితంగా” గుండెకు సంబంధించిన రోగులకు ఇవ్వడం జరుగుతుందని, గుండెకు సంబంధిత రోగులు పరిక్షలు చేయించుకొని సదరు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు, ఈ కార్యక్రమానికి డాక్టర్లు ప్రవీణ్ కుమార్ , సంపత్ కిరణ్, కల్పణ, అశ్విని, ప్రమీల మరియు ఆసుపత్రి సిబ్బంది , ఆసుపత్రికి విచ్చేసిన రోగులు పాల్గొన్నారు.. ఇలాంటి గొప్ప అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించినందుకు ప్రజలు, రోగులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసినారు.

# ప్రభుత్వాసుపత్రికి రెండు నూతన అంబులెన్స్ లను అందివ్వడానికి పేటీఎం ఫౌండేషన్ ముందుకు రావడం..... హర్షించదగ్గ విషయం: పిడి వికాస్ మరమత్




కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 05: కుప్పం ప్రభుత్వ ఆసుపత్రికి రెండు నూతన అంబులెన్స్ లను అందివ్వడానికి పేటీఎం ఫౌండేషన్ ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని కడా పిడి వికాస్ మరమత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేటీఎం ఫౌండేషన్, కడా వారి ఆధ్వర్యంలో కుప్పం ప్రాంతానికి రెండు అంబులెన్సులు సమకూర్చడానికి ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. కడా పీడి అభ్యర్థన మేరకు పేటీఎం ఫౌండేషన్ వారు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ లను సమకూర్చడానికి ముందుకు వచ్చినట్టు తెలిపారు. అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ సిస్టం కలిగి ఉండి అత్యవసర పరిస్థితులలో ప్రాణాపాయాన్ని తప్పించే సదుపాయం కలిగిన ఈ అంబులెన్స్ రూ.33,00,000/- విలువ చేస్తుందన్నారు. ప్రజల సౌకర్యార్థం రెండు అంబులెన్స్ లకు రూ.66,00,000/- వెచ్చించడానికి పేటీఎం ఫౌండేషన్ అంగీకరించడంపై ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబులు హర్షం వ్యక్తం చేశారు.

## తెలుగు చేనేత పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో శిక్షణను.....
# యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి.
## ప్రారంభోత్సవంలో మంత్రి సవిత






హిందూపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 05: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు హ్యాండ్లూమ్ అండ్ టెక్సేల్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో బుధవారం హిందూపురంలో తెలుగు చేనేత పారిశ్రామిక శిక్షణా కేంద్రం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సవిత, హ్యాండ్లూమ్ టెక్స్టైల్ మినిస్టర్ రమేష్ , మున్సిపల్ చైర్మన్ రమేష్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత సలహాదారులు శ్రీనివాసులు,రాజ రావు, సత్యనారాయణ,బి హరికృష్ణ, గోవింద రెడ్డి, మారుతి ప్రసాద్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో సవిత మాట్లాడుతూ హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆలోచనలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకారంతో ఈ శిక్షణ సెంటర్ ను ప్రారంభించడం గొప్ప వరమని అన్నారు.శిక్షణ తీసుకొని యువత లక్ష్యసాధన దిశగా చిత్తశుద్ధితో కష్టపడి పని చేస్తే ఎంతటి కష్టతరమైన పనికూడా విజయవంతం అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం యువత ఉద్యోగాలు పొందేలా చాలా పథకాలను చేపట్టిందని, అందులో భాగంగానే హిందూపురంలో నైపుణ్య హబ్ లను ఏర్పాటు చేసిందని, జిల్లా యువత ఇటువంటి సౌకర్యాలను ఉపయోగించుకొని, ఉన్నత ఉద్యోగాలు పొందాలని అన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచి క్రమశిక్షణ అలవరుచుకొని ఇష్టంతో కష్టపడి చదివి అన్ని రంగాలలో పట్టుసాధించి నైపుణ్యత కలిగి ఉంటే ఉద్యోగం మనల్ని వెతుక్కుంటూ వస్తుందన్నారు. ఆ దిశగా నైపుణ్యం విషయంలో కూడా యువతీ, యువకులు సీరియస్‌గా ముందుకు సాగాలన్నారు.మహిళలు మరియు చేనేత వర్గాల వారు వీటి ద్వారా ఉపాధి పొంది తమ కుటుంబానికి ఆసరాగా నిలబడాలని సూచించారు.ఈ శిక్షణా కేంద్రంలో జరిగే శిక్షణలు పూర్తయిన తర్వాత మహిళలకి కుట్టు మిషన్లు కూడా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. వాటి ద్వారా వారి కాళ్లపై వాళ్లు నిలబడే విధంగా వారికి కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వంలో అందించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన స్కీములన్నీ అమలు చేస్తూ, మేనిఫెస్టోలో చెప్పని స్కీములు కూడా పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటున్నారు. మహిళలను లక్షాధికారులుగా చేసేందుకు వారి పేరిట అనేక పథకాలు ప్రవేశపెట్టి మహిళా సాధికారత కోసం ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.చేనేత వర్గాల వారికి రావలసిన అన్ని సదుపాయాలని త్వరలో తమ ప్రభుత్వం ప్రవేశపెడుతుందని వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయటానికి ముందుగా రెడీగా ఉందని తెలియజేశారు.ఈ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణలో భాగంగా శిక్షణకు ఎంపిక చేసిన అర్హులైన మహిళలతో మంత్రీ మాట్లాడి ఇవే కాకుండా జిల్లాలో ఇంకా 3000 మంది మహిళలకు కుట్టు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, శిక్షణ అనంతరం వారికి ఉచితంగా కుట్టు మిషన్ కూడా ఇవ్వడం జరుగుతుందని, సొంతంగా బిజినెస్ చేయాలనుకునే వారు ఎవరైనా ముందుకు వస్తే మహిళలకు కూటమి ప్రభుత్వం సహాయ సహకారాలు అందించడానికి రెడీగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు, నందమూరి అభిమానులు , అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.ఎస్ .ఆధ్వర్యంలో......
# ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమం.

గుడిపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 05: కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలం లోని ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్.ఎస్. ఎస్. విభాగానికి చెందిన కో ఆర్డనేటర్ ఆర్. యశోద విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగివుం డాల్సిన ఆవశ్యక తను పలు రకాల సోదాహరణలతో తెలియజేశారు. టూ వీలర్ పై పయనించే టపుడు ముగ్గురు,నలుగురు ఎక్కేట పుడు అనుకోని విధంగా ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం వుంద ని, ఇద్దరుకి మించి పయనించవద్దని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థు లకు రహదారి విద్యపై స్లోగన్సు కాంపి టేషన్ నిర్వహించారు. తరువాత విద్యా ర్థుల కాంపస్ లో ఫ్లకార్డులతో రహదారి విద్యపై అవగాహన కల్పించే నినాదాలు పలుకుతూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్య క్రమంలో ఎన్. ఎస్.ఎస్. ప్రోగ్రామింగు ఆఫీ సర్సు డా.అవినేని కిషోర్,డా.జి. శైలమ్మ , డా.బి.శ్రీనివాస్,డా.వి.కళావతి ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో వివిధ కోర్సులకు సంబంధించిన విద్యా ర్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.ఉపాధ్యక్షులు ఆచార్య ఎమ్. దొరసామి రిజిస్ట్రార్ ఆచార్య .వి.కిరణ్ కుమార్ ఆచార్య కె.శ్యామల,డీన్ అకడెమిక్ అఫైర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులను,అభినందించారు.







## హిందూపురం మునిసిపల్ చైర్మన్.....
# రమేష్ కుమార్ కు అభినందనలు.



హిందూపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 05: ఎన్ డి ఎ కూటమి ప్రభుత్వం తరఫున ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆశీస్సులతో నూతన మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన రమేష్ కుమార్ ని శ్రీకంఠపురం సాగునీటి సంఘం అధ్యక్షులు వెంకటేష్బుధవారం అభినందించారు.అదే విధంగా శ్రీకంఠపురం కౌన్సిలర్ గిరీష్, రామలింగప్ప, రామచంద్ర,వై ఏ శంకరప్ప, లక్ష్మినారాయణప్ప, నారాయణప్ప, సోము, శంకరప్ప మాజీ సర్పంచ్ లు మాళక్క, చెన్నమ్మ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## మృతుల కుటుంబాన్ని .....
# ఆదుకుంటాం సాఫ్ట్వేర్ బాలు



ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి05: ఎస్ఆర్ పురం మండలం పాతపాలెం గ్రామానికి చెందిన వెంకటేష్ గత రెండు రోజుల క్రితం టాటా ఏసీ వ్యాన్ బోల్తా లో మృతి చెందిన విషయం తెలిసిందే అయితే వెంకటేష్ మృతి చెందడంతో అతని భార్య ముగ్గురు పిల్లలు వెంకటేష్ మృతదేహం వద్ద రోదిస్తున్న సంఘటన అందరిని కలచి వేయడంతో ఎస్ఆర్ పురం మండలం పిళ్లారి కుప్పం గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ బాలు మర్రిపల్లి సాఫ్ట్వేర్ వెంకటేష్ మీడియా మిత్రులు కలిసి మృతుడు భార్య కు కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు.. మృతుని కుటుంబాన్ని ఆదుకుంటామని తెలియజేశారు.

## ఘనంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ....
# కోదండ యాదవ్ జన్మదిన వేడుకలు





ఎస్ ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 05: తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించామని యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ అన్నారు బుధవారం చిత్తూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి టిడిపి రెబల్ స్టార్ నాయకత్వం కలిగిన యువ నాయకుడు కోదండ యాదవ్ జన్మదిన వేడుకలను యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.. అలాగే గజమాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు షణ్ముగా రెడ్డి అశోక్ ఆనంద్ యాదవ్ చిట్టి బాబు యాదవ్ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి వెంకటేష్ యాదవ్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.?

# అయినవారే అడ్డంకులు సృష్టిస్తున్నారు



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 05: ఇంటిలో వివాహం జరుగుతున్న వేళ అయినవారే అడ్డంకులు సృష్టిస్తూ, తమను చిత్రహింసలకు గురి చేస్తున్నారని కుప్పం నియోజకవర్గం గుడుపల్లి మండలం చింతరపాలెం గ్రామానికి చెందిన కోకిలమ్మ, రామచంద్రప్ప దంపతులు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామచంద్రప్ప పిన తండ్రి కుమారులతో తమకు ఆస్తి తగాదాలు ఉందని, ఈ విషయమై ఇప్పటికే న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు తెలిపారు. న్యాయస్థానంలో దావా కొనసాగుతున్న వేళ అక్రమంగా ఆస్తిని ఆక్రమించుకోవడానికి తమ పిన తండ్రి కుటుంబీకులు తమపై దౌర్జన్యం చేస్తున్నట్టు ఆరోపించారు. ముఖ్యంగా మరో రెండు మూడు రోజుల్లో తమ కుమారుడి వివాహం జరుగుతోందని, ఇందుకోసం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసుకోవడం జరిగిందన్నారు. ఇదే అదనుగా భావించిన అక్రమార్కులు జెసిబి సాయంతో తమ ఇంటి చుట్టూ గుంతలు తవ్వించి, ఇంటికి త్రాగునీటి సరఫరా నిలిపివేశారని, మురుగునీరు పోవడానికి సైతం వీలు లేకుండా అడ్డంకులు సృష్టిస్తున్నట్టు తెలిపారు. ఈ విషయమై గ్రామ పెద్దలను, పోలీసులను ఆశ్రయించిన తమకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పెద్దలు, పోలీసులు సైతం అక్రమార్కులకే అండగా ఉన్నట్టు ఆరోపించారు. అంతట తాము కుప్పం రూరల్ సిఐని కలిసి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఈ విషయమై సానుకూలంగా స్పందించిన రూరల్ సిఐ తగు విచారణ జరిపి, తమకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. తమ పిన తండ్రి కుటుంబీకుల వల్ల తనకు, తన కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని, వారి నుండి పోలీసులే తమకు రక్షణ కల్పించాలని బాధితులు కోరుతున్నారు.






## ఫౌజీ సెట్స్‌లో ప్రభాస్ ఆతిథ్యం.. హీరోయిన్ ఇమాన్వీ ఫిదా



గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న - ఫౌజీ. ఈ చిత్రంలో ఇమాన్వీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ప్రభాస్ ఇంటి నుంచి పసందైన రుచులతో కూడిన భోజనం సెట్స్‌కు వస్తుంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ప్రభాస్ తన ఆతిథ్యంతో ఊపిరాడకుండా చేస్తాడని ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు చాలా సందర్భాల్లో కూడా చెప్పారు. కాగా ఇప్పుడు ప్రభాస్ ఇంటి విందుకు ఫిదా అయిపోయిన వారి జాబితాలో ఫౌజీ హీరోయిన్ కూడా చేరిపోయింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ రామోజీ ఫిలిం సిటీలో కొనసాగుతోంది. సెట్స్‌లో బ్రేక్ టైంలో ప్రభాస్ కిచెన్‌లో వండిన హెూం ఫుడ్‌ను ఆరగించింది ఇమాన్వీ. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో గ్లింప్స్ షేర్ చేసింది.రుచికరమైన యమ్మీ యమ్మీ భోజనం రుచి చూపించిన ప్రభాస్‌కు ధన్యవాదాలు అంటూ క్యాప్షన్ ఇచ్చింది. సీతారామం, రాధేశ్యామ్ లైన్‌లో వింటేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఫౌజీ సాగనుందట. ప్రభాస్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సలార్ 2, సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో స్పిరిట్, మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ సినిమాలు చేస్తున్నాడు.

## జక్కన్న-మహేశ్‌బాబు ఎస్ఎస్ఎంబీ 29 సినిమాకు ప్రియాంకా చోప్రా టాప్ రెమ్యునరేషన్..!



బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా పాపులర్ అమెరికన్ సింగర్ నిక్ జోనస్‌ను పెళ్లి చేసుకున్న తర్వాత హాలీవుడ్‌కు పరిమితమైపోయిందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. లాంగ్ గ్యాప్ తర్వాత ఈ భామ ఆర్ఆర్ఆర్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో వస్తోన్న గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 తో ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పైకి గ్రాండ్ రీఎంట్రీకి రెడీ అయిందని తెలిసిందే. ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రానున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీ చిత్రీకరణ కొనసాగుతున్నట్టు ఫిలింనగర్ సర్కిల్‌లో ఇప్పటికే వార్తలు రౌండప్ చేస్తున్నాయి. ఇదిప్రియాంకా చోప్రా తెలుగులో ఫుల్ లెంగ్త్ రోల్‌లో నటిస్తోన్న తొలి సినిమా అని తెలిసిందే. ఈ సినిమాకు తీసుకుంటున్న రెమ్యునరేషన్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. తాజా కథనాల ప్రకారం జక్కన్న ప్రాజెక్ట్ కోసం ప్రియాంకా చోప్రా ఏకంగా రూ.30 కోట్లు తీసుకుంటుందట. ఇదే నిజమైతే రీఎంట్రీ తర్వాత ప్రియాంకా చోప్రా తీసుకుంటున్న భారీ మొత్తం అవుతుందంటున్నారు సినీ జనాలు. మరి దీనిపై ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి. 2002లో తొలిసారి తమిళ సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ప్రియాంకా చోప్రా ఆ తర్వాత తన ఫోకస్ అంతా బాలీవుడ్‌పైనే పెట్టింది. రాంచరణ్ నటించిన తుఫాన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు కూడా హాయ్ చెప్పింది.

## 'తమిళ్ అమ్మాయి' కీర్తి సురేశ్.. సంగీత్





మహానటి' సినిమాతో తెలుగుతోపాటు తమిళంలోనూ సూపర్ ఫేం సంపాదించుకుంది నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్ . తెలుగు, తమిళం, హిందీలో వరుస చిత్రాలతో బిజీగా మారిపోయింది. ఇటీవలే తన చిన్ననాటి మిత్రుడు ఆంటోనీ తట్టిల్‌ను కీర్తి ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. గతేడాది డిసెంబర్‌లో గోవాలో డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకున్నారు. పెళ్లి అనంతరం వేడుకకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంటోంది. తాజాగా తన ప్రీ వెడ్డింగ్‌కు సంబంధించిన అద్భుతమైన ఫొటోలను కీర్తి షేర్ చేసింది. 'తమిళ్ అమ్మాయి' అంటూ సంగీత్, మెహందీ ఫోటోలను పంచుకుంది. ఈ వేడుకల్లో కీర్తి ఎంతో జాయ్‌ఫుల్‌గా కనిపించింది. తన భర్త ఆంటోనీతో ఆటోలో వచ్చిన ఈ బ్యూటీ డ్యాన్స్ చేసి ఆకట్టుకుంది. సంగీత్ సందర్భంగా కీర్తి ధరించిన డ్రెస్ మరింత ఆకర్షణీయంగా కనిపించింది. ఈ ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## టాలీవుడ్‌లో విషాదం.. అల్లరి నరేశ్ నిర్మాత మృతి

టాలీవుడ్‌లో విషాదం నెలకొంది. ప్రముఖ నిర్మాత వేదరాజు టింబర్ (54) కన్నుమూశారు. ఊపిరితిత్తుల సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వేదరాజు టింబర్ కొన్ని నెలలుగా హైదరాబాద్ ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంలో ఇవాళ ఉదయం తుదిశ్వాస విడిచారు. వేదరాజు టింబర్ అల్లరి నరేశ్‌తో మడత కాజా, సంఘర్షణ సినిమాలను తెరకెక్కించారు. కాగా వేదరాజు టింబర్ నెక్ట్స్ ప్రొడక్షన్ వెంచర్‌కు ప్లాన్ చేస్తుండగా.. ఇలా జరుగడంతో టాలీవుడ్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. వేదరాజు టింబర్‌కు భార్య, కూతురున్నారు. వేదరాజు మృతి పట్ల సినీ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు. ఆయన అంత్యక్రియలు ఇవాళ నిర్వహించనున్నట్టు కుటుంబసభ్యులు ఓ ప్రకటనలో తెలియజేశారు.





OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036